# AMBEDHKAR BIRTH ANNIVERSARY

## 14.04.2022

## ORGANIZED BY: NCC, KBN COLLEGE

KBN College NCC Cadets observed 'Ambedkar Birth Anniversary' on 14th April, 2022. Dr. V. Narayana Rao, Principal, Captain KPT Vijaya Bhaskar, ANO, KBNC NCC along with NCC Cadets payed tribute to Sri Bhimrao Ramji Ambedkar.





**ప్రపంచానికే అంబేడ్కర్ ఆదర్శం**

**అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఆసిఫ్ ఇతర నేతలు**

వన్‌టౌన్ (విజయవాడ పశ్చిమ): భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తన మేధస్సులతో యావత్ ప్రపంచాన్ని ప్రభావితం చేశారని ఏపీ మైనార్టీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ షేక్ ఆసిఫ్ అన్నారు. బీఆర్ అంబేద్కర్ జయంతి వించిపేటలోని ఆసిఫ్ కార్యాలయంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి ఆసిఫ్ పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశంలోని దళిత కుటుంబం నుంచి వచ్చి అసాధారణమైన ప్రజ్ఞను కనబరచిన నేత అంబేద్కర్ అన్నారు. నాయకులు అమీర్, శబాషీ, ఫారుక్, యూనుస్, రఫీ, నరసింహారావు, నజీర్, సయ్యద్ హై, యూసఫ్, బషీర్ తదితరులు పాల్గొన్నారు.

**కేబీఎన్ కళాశాలలో అంబేద్కర్‌కు నివాళులర్పిస్తున్న ప్రిన్సిపాల్ ఇతర అధ్యాపకులు**

**ప్రజాస్వామ్య రక్షణకు అండగా నిలిచిన అంబేద్కర్..**

అంబేద్కర్ తన రాజ్యాంగ రచన ద్వారా దేశంలో ప్రజాస్వామ్య పరిరక్షణకు అండగా నిలిచారని కేబీఎన్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వీ నారాయణరావు అన్నారు. ఆ కళాశాల ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీ విభాగాల ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి గురువారం కళాశాల ప్రాంగణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ నారాయణరావు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వైస్ ప్రిన్సిపాల్స్ పీఎల్ రమేష్, డాక్టర్ ఎం వెంకటేశ్వరరావు, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ టీ భాగ్యకుమార్, షైన్ డైరెక్టర్ మోహన్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు వీఎస్‌రావు, జే పాండురంగారావు, ఎన్‌సీసీ ఆఫీసర్ కెప్టెన్ కే విజయభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

**నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ రాజేష్**

**అస్త్ర ఆధ్వర్యంలో...**

అస్త్ర అసోసియేషన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి ఆ సంస్థ కార్యాలయంలో గురువారం నిర్వహించారు. కార్పొరేటర్ మరుపిళ్ల రాజేష్ ముఖ్యఅతిథిగా హాజరై అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు. శ్రీశైలం ఆలయ ధర్మకర్త గురుమహంతు మహేష్, న్యాయవాది టివర ఉమామహేశ్వరరావు, పార్టీ నేతలు జె.భానుప్రతాప్ ,తదితరులు పాల్గొన్నారు. కాశేశ్వరరావు మార్కెట్‌లోని ఫ్రూట్ హాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నేత నరహరశెట్టి నరసింహారావు ముఖ్య అతిథిగా హాజరై అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు.